# అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా

## ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో మధిర పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయి
- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత

2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 23 | మే | 2026 ◆ పేజీలు : 4






- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందంజ
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్దిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి

మిగతా 2 లో...

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




- అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు
- బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి
- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఓటరు జాబితాను సమగ్రంగా,పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...

# మొక్కజొన్న, ధాన్యం రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి : డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి



**వేంసూర్ మే 22 ప్రజాజ్యోతి** మండలపరిధిలో లచ్చన్నగూడెం PACS పరిధిలో మొక్కజొన్న, వరి ధాన్యం రైతులు కనీస మద్దతు ధర (MSP) అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరంరాజు ద్వారా తెలుసుకున్న భాజపా జాతీయ నాయకులు డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి తక్షణమే స్పందించారు. మొక్కజొన్న రైతులు క్వింటాలుకు రూ.400 నుంచి రూ.500 వరకు నష్టపోవాల్సి వస్తోందని,సొసైటీల స్పందన లేకపోవడంతో గత్యంతరం లేక రూ.1500 నుంచి రూ.1700 ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ధాన్యం, మొక్కజొన్న రైతులను దళారులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోకుండా చూడాలని, రైతులకు అన్యాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు. రైతులకు సక్రమంగా కనీస మద్దతు ధర అందేలా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# బాధితులు ధైర్యంగా ఉండాలి... ప్రభుత్వం తరపున పూర్తి న్యాయం చేస్తాం....

- ఆటోనగర్ టు మద్దులపల్లి రోడ్డు బాధితులకు కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి భరోసా



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తప్పకుండా న్యాయం చేస్తామని మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి రోడ్డు నిర్మాణంలో ఇండ్లు నష్టపోతున్న బాధితులకు భరోసా కల్పించారు. శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులోని ఆటోనగర్ టు మద్దులపల్లి రోడ్డు ఏర్పాటు పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటోనగర్ కాలనీలో రోడ్డు విస్తరణ కారణంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులు తమకు న్యాయం చేయాలని కమిషనర్‌ను వేడుకున్నారు. వారి సమస్యలను ఓపికగా విన్న కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, ప్రజలు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని, బాధితులకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటోనగర్ ప్రారంభం నుంచి ఇండ్ల వరకు 40 అడుగులు రోడ్డు నిర్మితమయ్యేలా మంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఇలా చేయడం వలన ప్రహరీ గోడలు పోయే అవకాశం ఉంటుందని అందుకు తమ పూర్తి సహకారం కావాలని సూచించారు. అలాగే బాధితులు ఓ మెమరండాన్ని సమర్పించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు.అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు.ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు.మరణించిన,వలస వెళ్లిన,తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన,పాస్‌పోర్ట్,విద్యార్హత ,కుల,తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన,ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం–6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం–8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు,హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు,వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో మధిర పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయి
- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు. శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,జిల్లాలో వివిధ పట్టణ,మండల ప్రతినిధులతో కలిసి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టటం జరిగింది అని అన్నారు.పట్టణంలో ఉన్న ప్రతి డ్రైనేజీలో పూడికలు తీయటం,దోమల నివారణకు దోమల మందు పిచికారి,తాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు మరియు రహదారుల మరమ్మత్తులపై ప్రణాళిక.సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,మరియు ఇతర పథకాలు సక్రమంగా చేరేలా చూస్తున్నాం అని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్నాం అని అన్నారు.ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు.అండర్ డ్రైనేజీ పనులు,రిటైనింగ్ వాలు,హిందూ స్మశాన వాటికలో మహాప్రస్థానం నిర్మాణం,పర్యాటక అభివృద్ధి,బస్టాండ్ నిర్మాణం, మున్సిపాలిటీ కొత్త బిల్డింగ్ నిర్మాణం పనులు చేరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్ : టౌన్ ఏసీపీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని నగరంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని ఖమ్మం అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.శనివారం ఖమ్మం ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నెంబర్ లేని పల్సర్ మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించినట్లు తెలిపారు. అతను గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం, అంకిరెడ్డి పాలెం చెందిన అంతరరాష్ట్రా దొంగ అయిన పట్నాల వెంకట దుర్గ ప్రభు @ అఖిల్ 29 సం,,జిమ్ ట్రైనర్ గా గుర్తించారు.శుక్రవారం నగరంలోని శ్రీరాం నగర్ రోడ్డు నెం. 7లో ఒక మహిళ ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో బంగారు చైన్ ను గమనించి ఎలాగైనా లాక్కొని దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, తనని ఎవరు గుర్తు పట్టకుండా ముఖానికి ఖర్చీఫ్ కట్టుకుని, తన మోటార్ సైకిల్ గుర్తు పట్టకుండా వుండేందుకు నెంబర్ లేకుండా,పల్సర్ అనే పేరు కనిపించకుండా అట్టి పేరుపై తెల్లటి స్టిక్కర్ అంటించి, ఆమె ప్రక్కనే తన మోటార్ సైకిల్ ను ఆపి,ఒక్కసారిగా ఆమెను వద్దకు వెళ్ళి చంపుతానని గట్టిగా బెదిరించి ఆమె మెడలో వున్న చైన్ బలవంతంగా లాక్కొని పారి



పోతూ తన మోటార్ సైకిల్ ఎక్కే క్రమంలో తను లాక్కొన్న చేతిలోని బంగారు చైన్ జారీ క్రింద పడినది. బాధితురాలు ఫిర్యాదుపై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.తిరిగి శనివారం మరలా అదేవిధంగా ఒంటరి మహిళలను,వృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడాలని ఉద్దేశంతో ఖమ్మం కు వస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం, పల్నాడు జిల్లా నర్సరావు పేట, ఒంగోలు జిల్లా అద్దంకి, గుంటూరు జిల్లా పొన్నూరు ఒంటరిగా వెళ్తున్న మహిళల లను లక్ష్యం గా మెడలో నుండి గొలుసులు లాక్కొని పోగా,ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

ఆ ప్రాంతాలలో నిందుతుడిని చూస్తే గుర్తు పడతారని,తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఒంటరిగా వున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలలో గొలుసులు దొంగతనం చేద్దామని ఖమ్మం పట్టణం వస్తునట్లుగా నిందుతుడు తెలిపినాడని ఏసీపీ వివరించారు.ముఖ్యం గా తాను డబ్బులు లోన్ తీసుకున్న ఇఎంఐ లు కట్టడానికి,తన కుటుంబాన్ని పోషించడానికి, తన విలాసవంతమైన జీవితానికి తనకు వచ్చిన డబ్బు సరిపోక పోవడంతో నేను ఎలాగైనా సులబంగా డబ్బు సంపాదించాలని అనుకుని ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో నుండి గొలుసులు లాక్కెళ్లలాని నిర్ణయించుకుని నేరలకు పాల్పడినట్లు తెలిపారు.ఒంటరి మహిళలలు,వృద్ధులు ఇలాంటి నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు.

# ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)

క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు.ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు.పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు,పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో



ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అంతకు ముందు కు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో జామాయిల్, మామిడి తోటలు దగ్ధం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజుపాలెం, తాటిగూడెం రెవెన్యూ గ్రామాల్లో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో జామాయిల్, మామిడి తోటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం ఏడుగురు రైతులకు చెందిన ఆరు ఎకరాల ముప్పై గుంటల జామాయిల్ తోటలు, ఒక ఎకరం ముప్పై గుంటల మామిడి తోట మంటల్లో కాలిపోయాయి.ఈ ఘటనలో జామాయిల్ తోటలకు సుమారు పది లక్షలు, మామిడి తోటకు రెండు లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. అగ్నిప్రమాదం కారణంగా పూర్తిగా ఆర్థికంగా దెబ్బతిన్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కూరపాటి కిషోర్

**చింతకాని మే 22 ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి ఆర్థికవిద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన. లబ్ధిదారులు తుడుం నాగమణికి 25 వేల రూపాయల చెక్కును, కొల్లి సత్యవతి 15వేల రూపాయల చెక్కును





చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి. కూరపాటి కిషోర్ అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెన్నం బ్రహ్మాచారి, రెండో వార్డు సభ్యులు కూరపాటి నరసింహారావు,యూత్ కాంగ్రెస్ నాయకులు నున్న కృష్ణారావు,నున్న వెంకటి,వివిధ హోదాలో ఉన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మే 22 నుండి జూన్ 7 వరకు జాయలుక్కాస్ ఖమ్మం 'బ్రిలియన్స్ డైమండ్ జువెలరీ షో'

- ఖమ్మం, తెలంగాణ - మే 2026: ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మే 22 నుండి జూన్ 7, 2026 వరకు ఖమ్మం లోని తన షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం,సొగసు, ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉండనుంది.పెళ్లి సెట్ల నుండి సమకాలీన డైలీ వేర్ ఆభరణాల వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వతమైన సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే వస్తువులు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది.జాయ్‌అలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ జాయ్ అలుక్కాస్ ఇలా అన్నారు.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది డైమండ్స్ యొక్క శాశ్వత ఆకర్షణకు మరియు జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం.ఖమ్మం మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, పండుగ సీజన్‌లో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు చక్కటి నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా,ప్రదర్శన సమయంలో రూ. 1 లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' జూన్ 7,2026 వరకు ప్రత్యేకంగా జాయ్‌అలుక్కాస్ ఖమ్మం షోరూమ్‌లో జరుగుతుంది. సందర్శకులను డైమండ్స్ యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి వస్తువు లగ్జరీ, ప్రేమ, శాశ్వతమైన ఆకర్షణ యొక్క కథను చెబుతుంది.

# జీడీపిపల్లి రోడ్డు ప్రమాదంలో రావికంపాడు యువకుడు ఉపేంద్ర మృతి



**కల్లూరు, మే 22 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చెన్నూరు పంచాయతీ పరిధి రావికంపాడు గ్రామానికి చెందిన గంధ్ర ఉపేంద్ర (32) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే, జీడీబీపల్లి రోడ్డులో ఆవు రోడ్డు మీద పడుకోవడంతో చీకట్లో గుర్తించలేని ఉపేంద్ర నడుపుతున్న ద్విచక్ర వాహనం ఆవును ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన ఉపేంద్ర ను స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందు తూ ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపేంద్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబుకు ప్రధాన అనుచరుడిగా ఉండేవాడు. ఆయన మరణంతో చెన్నూరు, రావికంపాడు గ్రామాల్లో విషాదం అలుముకుంది. ఉపేంద్రకు తండ్రి శ్రీనివాసరావు, తల్లి శ్యామల, చిన్న కుమారుడు రాము ఉన్నారు. కుమారుడి మరణ వార్త విని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నాయకులు ఫోన్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఉపాధి కూలీలకు రెండుసార్లు ఫోటో పద్ధతిని ఎత్తివేయాలి...

- వ్యకాస జిల్లా నాయకులు వడ్లమూడి.





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఉపాధి హామీ కూలీలకు రెండుసార్లు ఫోటో పద్ధతిని పూర్తిగా ఎత్తివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరుపాడు,పోలేపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్లమూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ...మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు అనేక కుట్రలు చేసి చివరకు పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని తీసుకువచ్చి కార్మికులను అవమానానికి గురి చేస్తుందని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా బడ్జెట్లో కోత విధిస్తూ,పేరు మార్పు చేస్తూ ఇలాంటి దుశ్చర్యల వలన కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఇప్పుడు కార్మికుల అవమానించే విధంగా రెండుసార్లు ఫోటో తీసే విధానం ప్రవేశ పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు.పేదల పొట్ట కొట్టి పెద్దల జేబులు నింపడమే మోడీ విధానమని విమర్శించారు.పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో కార్మికులంతా ఐక్యమై గద్దె దించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య, నాయకులు భూక్య నాగేశ్వరరావు,అవిరేణి గురవయ్య,కట్టెకోల రాములు,అద్దంకి శ్రీను, బట్టు ఉప్పలమ్మ,మంకెన నరేష్,మారుతి భాగ్యలక్ష్మి, బండి వెంకటమ్మ, నాగలింగం,సుభద్ర,బాబు రమాదేవి,స్వరూప తదితరులు ఉన్నారు.

# పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్,మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చైర్మన్ ల అభినందన సభ

- ఆదివారం జరిగే అభినందన సభను విజయవంతం చేయండి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ 24-05-2026 ఆదివారం న ఉదయం 11.00 గంటలకు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్,మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ల అభినందన సభ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి ఎస్ ఆర్ గార్డెన్స్ లో అభినందన సభ కార్యక్రమముకలదు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి ,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లు పాల్గొంటారని శాసన సభ సభ్యులు,కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొనెదరు. జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత ,మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయగలరని శ్రేణులను పత్రికా ముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

# కల్లూరు ఐకెపి వద్ద 5 వ రోజుకు చేరిన వివోఏల నిరవధిక సమ్మె



**కల్లూరు, మే 22: ప్రజా జ్యోతి** వివోఏల డిమాండ్ల సాధన కోసం కల్లూరులో ఐకెపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 5 వ రోజుకు చేరుకుంది. అక్టోబర్ 18వ తేదీ నుంచి వివోఏల సంఘం ఆధ్వర్యంలో ఈ సమ్మె కొనసాగుతోంది. కనీస వేతన చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, హెచ్ ఆర్ పాలసీని వెంటనే అమలుపరచాలని, వేతనాలను నేరుగా వివోఏల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, అలాగే 58 జీవోను సవరించాలని డిమాండ్ చేస్తూ వివోఏలు గత ఐదు రోజులుగా ఐకెపి కార్యాలయం ముందు బైఠాయించారు. సమ్మెలో వివోఏల సంఘ అధ్యక్షులు వేము నాగమణి, కార్యదర్శి కే. నీలవేణితో పాటు రమాదేవి, విజయలక్ష్మి, శ్రీదేవి, దేవమణి, మల్లికా, వెంకట్రావమ్మ, అరుణ, రజిత, సుమలత, పద్మ, జ్యోతి తదితర నాయకులు, పెద్దసంఖ్యలో వివోఏలు పాల్గొని నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వివోఏలు హెచ్చరించారు.

# కల్లూరు ముస్లిం యువజన కమిటీ సేవ చర్య పేద యువతి పెళ్లికి ఆర్థిక అండ



**కల్లూరు, మే 22 : ప్రజాజ్యోతి** సమాజంలో సేవాభావానికి నిదర్శనంగా నిలిచిన కల్లూరు ముస్లిం యువజన కమిటీ (కెఎంవైసీ) సభ్యులు శుక్రవారం ఆర్థికంగా బలహీనమైన కుటుంబానికి చెందిన పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబం వివాహ ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉందని తెలుసుకున్న యూత్ కమిటీ సభ్యులు వెంటనే స్పందించి సహాయ హస్తం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవత్వం, సహకారం, సేవాభావం ఇంకా సజీవంగా ఉన్నాయని మరోసారి రుజువైంది. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఒక అమ్మాయి వివాహం సంతోషంగా జరగాలనే ఉద్దేశంతో మనస్ఫూర్తిగా ఈ సహాయం అందించాము అని తెలిపారు. స్థానిక ప్రజలు మరియు మసీద్ కమిటీ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. యూత్ కమిటీ అందించిన సహాయం ద్వారా ఆ కుటుంబానికి ఎంతో ఊరట లభించిందని వారు పేర్కొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం...

- సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవాలి..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ 13వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ టూ లో అతి ప్రమాదకరంగా ట్రాన్స్ఫర్మర్ ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నడి రోడ్డు మీద ఉందని, విద్యుత్ శాఖ వారికి ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని, ఈ సందర్భంగా

# వైరా నియోజకవర్గ ప్రజల సేవలోనే నా జీవితం

## బానోతు మనిషా లక్ష్మి

- తన తండ్రి రాజకీయ వారసురాలిగా నియోజకవర్గంలో దూసుకుపోతున్న మనిషా లక్ష్మి
- వైరా ప్రజలకు నేనున్నాను" అంటూ భరోసా ఇస్తున్న యువ నేత
- నాన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవే ధ్యేయంగా ముందడుగు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వైరా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా, కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిరంతరం సేవ చేయడమే నా ఏకైక లక్ష్యమని యువ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మి స్పష్టం చేశారు. తన తండ్రి రాజకీయ వారసురాలిగా వైరా నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఆమె, ప్రస్తుతం ప్రజాక్షేత్రంలో అజేయంగా దూసుకుపోతున్నారు.క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ అరగండ్రం (ప్రభంజనం) సృష్టిస్తున్నారు. ఈ సందర్భంగా మనిషా లక్ష్మి మాట్లాడుతూ, వైరా నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, "మీకు నేనున్నాను" అంటూ ధైర్యాన్ని,భరోసాను ఇచ్చారు. తన తండ్రి ఆశయాలు, ఆయన నేర్పిన సేవా నిరతిని గుండెల్లో నింపుకొని,ఆయన అడుగుజాడల్లోనే నడుస్తానని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని పునరుద్ఘాటించారు.నాన్న ప్రజలకు చేసిన సేవలే నాకు మార్గదర్శకం. వైరా నియోజకవర్గ ప్రజలను నా సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాను. నియోజకవర్గ ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే నా ధ్యేయం.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తాను.బానోతు మనిషా లక్ష్మి రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని, ముఖ్యంగా మహిళలు నాయకత్వ స్థానాల్లోకి వచ్చి సమాజ మార్పునకు శ్రీకారం చుట్టాలని ఆమె పిలుపునిచ్చారు.తండ్రి సంపాదించిన మంచి పేరును నిలబెడుతూ, ప్రజాసేవలో వైరా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన శపథమని మనిషా లక్ష్మి ఈ సందర్భంగా వెల్లడించారు. భవిష్యత్తులో వైరా ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతానని ఆమె స్పష్టం చేశారు.

- ఎక్కడికక్కడ వెలిసిన బెల్ట్ షాపులు
- బెల్ట్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యం
- నిత్యం లక్షల రూపాయల ప్రజాధనం అక్రమాల పాలు
- పల్లెల్లో కాలనీలో అందుబాటులో మద్యం
- రెండింటికి చెడ్డ రేవడ వుతున్న మందుబాబులు
- మండలంలో అనధికారికంగా 450 బెల్ట్ షాపులు
- బెల్టు షాపులను ప్రోత్స హిస్తున్న వ్యాపారులు
- తూతూ మంత్రంగా కేసులు
- నియంత్రణలో వైఫల్యం
- మామూలు వసూల్లో అధికారులు
- అధిక ధరలతో మందు బాబుల కుదేలు



# జోరుగా బెల్టు దందా



**పాలేరు ఆర్.సీ మే 22 ప్రజా జ్యోతి** ఎక్సైంజ్ అధికారులు నిద్ర నటిస్తుండటంతో పాలేరు నియోజకవర్గం లో ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలయపాలెం పాటు కూసుమంచి మండల వ్యాప్తంగా బెల్ట్ షాపుల విచ్చలు విడిగా నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఎక్సైంజ్ చట్టాల ప్రకారం బెల్ట్ షాపులు నిర్వహణకు పూర్తిగా చట్టబద్ధం. అయినా సరే గుడి, బడి అనే తేడా లేకుండా ఒక కూసుమించి మండల పరిధిలోనే వివిధ గ్రామాలలో 45౦ బెల్ట్ షాపులు ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రధాన రహదారి వెంబటి స్కూల్లో పాఠశాలల్లో పక్కనే కూడా బెల్ట్ షాపులు దర్జాగా మూడు పూలు ఆరు కాయలు అన్న చందనంగా నిర్వహిస్తున్న సరే ఎక్సైంజ్ శాఖ అధికారులు మాత్రం ఇవేమీ తమకు కనబడవు అని చందనంగా వ్యవహరిస్తూ అక్రమాలకు వంతు పాడుతున్నారు అన్న విమర్శలు సర్వత్తంగా వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల సంగతి దేవుడెరుగు అన్న చందనంగా ఉంది. కూసుమంచి మండలంలో 42 గ్రామపంచాయతీలలో బెల్ షాప్ లేని గ్రామం లేదంటే అతిశక్తి కాదు. బెల్ట్ షాపుల ద్వారా కూసుమంచి మండల కేంద్రం నుంచి నిత్యం అనాధికారకంగా లక్షల రూపాయలు అక్రమ మద్యం వేరులైపాడుతుంది. మద్యం తాగటం వల్ల మందు బాబులకు సగం ఆరోగ్యం పాడవుతుండగా ఇట్లు అధిక ధరలకు కూడా మద్యాన్ని కొనుగోలు చేసి తాగుతూ ఉండటంతో ఇల్లు ఒళ్ళు రెండు గొల్ల మందు బాబుల రోడ్డున పడుతున్నారు. వాస్తవానికి ఎక్స్చేంజ్ శాఖ లైసెన్స్ దుకాణాల మాత్రమే మద్య వికరించాలని ఇబ్బందులు కఠినంగా ఉన్నాయి. కూసుమంచి మండల వ్యాప్తంగా 450 పైగా బెల్టు దుకాణాలు బెల్టు షాపుల ద్వారా లక్షలాది రూపాయలు మధ్యను అధిక ధరలకు లైసెన్స్ వ్యాపారం లాగా విక్రయం చేస్తున్నారు. ఈ బెల్టు దుకాణాల వల్ల మద్యం బాబులకు రోజుకు లక్ష రూపాయల నష్టం కలుగుతుందని సమాచారం. ఎమ్మార్పీ ధర కంటే ప్రతి క్వార్టర్ బాటిల్అు అదనంగా 40 రూపాయలు బీరుకు అదనంగా 40 రూపాయలు ఫుల్ బాటిల్ కు 100 రూపాయలు చొప్పున అధికంగా మందును బాబులకు బెల్ షాప్ ద్వారా కొనుగోలు చేస్తూ దగా పడుతున్నారు. మద్యం అంతా నిత్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. దీంతో తమ కావాల్సిన మద్యం కొనుగోలు చేద్దామని లైసెన్స్ దుకాణానికి వెళ్లిన మద్యం బాబులకు ఎక్కడ కూడా మచ్చ కైనా సరే తమకు కావాల్సిన మద్యం కనపడకపోవడంతో గతిలేక తప్పనిసరిగా బెల్ షాప్ కి వచ్చి అధిక ధరలకు మద్యం సేవించి ఇల్లు ఒళ్ళు గొల్ల చేసుకుంటున్నారు .వాస్తవానికి బెల్ షాపులను అరికట్టాల్సిన ఎక్స్చేంజ్ శాఖ అధికారులు నిద్ర నటిస్తూ అసలు మండలంలో బెల్ట్ షాపులో లేవు అన్న చందనంగా వ్యవహరించడం పై మండల వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా 2026 ఫిబ్రవరి 4న విడుదలైన జీవో ప్రకారం ఎక్స్చేంజ్ శాఖలో బెల్ట్ షాపులను తప్పనిసరిగా నిరోధించాలని ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. కానీ అమ్యా మ్యాలకు అలవాటు పడిన ఎక్స్చేంజ్ శాఖ అధికారులు ఇవేమీ తమకు పట్టనట్టుగా అన్న చందనంగా వ్యవహరిస్తూ కనీసం బెల్ షాప్ ల వైపు నామమాత్రంగా చూడక పోవటంతో ప్రజలు తీవ్రంగా అగ్రంగా వ్యక్తం చేస్తున్నారు . అలాగే ఎక్స్చేంజ్ చట్టం 2021 ప్రకారం మద్యం తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి మంజూరు చేసిన లైసెన్సుడు దుకాణంలో కానీ పర్మనెంట్ రూపంలో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది అలా అలా కాకుండ ఇతర ఇతర మద్యం దుకాణాలకు దుకాణంలో వద్దకు లైసెన్స్ దుకాణదారుడు మద్యం సరఫరా చేస్తే ఇది నిరుపేతం అయిన ఎడల సదుర్గ దుకాణదారుడు లైసెన్సును ఎక్స్చేంజ్ అధికారులు ఉన్న ఫలానా రద్దు చేసే అవకాశం ఉంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రంలో ఉన్న దుకాణాల నుండి నిత్యం మండలంలో 450 బెషాపు అనధికారికంగా మద్యం తరలిపోతుంది. ఈ తత్తంగం అంతా బహిర్గంగా జరుగుతున్న సరే నియంత్రయించవలసిన ఎక్సేంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పలు అనుమానాలకు తావుతీస్తుంది. కూసుమంచి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో గుడి పక్కన బడి పక్కన మండల వ్యాప్తంగా సుమారు 450 దుకాణాలు ఉన్నట్లు సమాచారం వాస్తవానికి గుడి బడులకు పక్కన 100 మీటర్ల వరకు కూడా ప్రభుత్వ లైసెన్స్ దుకాణాన్ని ఏర్పాటు చేయడని కూడా అనుమతి మంజూరు చేయలేదు కానీ దర్జాగా ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డగోలు రీతిలో గుడి పక్కన బడి పక్కన బెల్టు దుకాణాలను నిర్వహించడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురికా కోవటమే కాకుండా తీవ్రమైన ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఇక్కడ ప్రజలు చెప్పటం తప్పడం లేదు. ఈ విషయంపై మండల ప్రజల ఎక్స్చేంజ్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రో వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సరే ఎక్స్చేంజ్ అధికారు లు అనధికారికంగా మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న బెల్ట్స్ దుకాణాలపై తక్షణమే దాడు నిర్వహించి దుకాణాలు ముగించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.